manachourasta

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 180 | ఆదివారం | 15.12.2024



## జనాభా ప్రాతిపదికన అన్నీ..

# ఫలాలు అందాలి

- 98 శాతం కులగణన పూర్తి
- మన అమ్మకు ప్రతిరూపం తెలంగాణ తల్లి
- ఇచ్చిన హామీలన్నీ నెరవేస్తున్నాం..
- సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, మన చౌరాస్తా :** జనాభా ప్రాతిపదికన ఫలాలు అందాలన్న సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన 98 శాతం మేరకు పూర్తయిందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చెప్పారు. మిగిలిన రెండు శాతం పూర్తయితే దేశానికే ఆదర్శంగా నిలిచే ఈ కులగణన తెలంగాణ ప్రజల మెగా హెల్త్ ప్రొఫైల్‌గా మారుతుందని అన్నారు. హైదరాబాద్ కోకాపేటలో నిర్మించిన కురుమ విద్యార్థి వసతి గృహ ట్రస్ట్ - దొడ్డి కొమురయ్య ఆత్మ గౌరవ కురుమ భవనాన్ని ముఖ్య మంత్రి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య పోరాటాలను స్మరించుకున్నారు. రజాకార్లను గ్రామాల్లోకి రాకుండా, దొరల పెత్తనాన్ని అడ్డుకోవడానికి దుడ్డుకర్రల సంఘం పెట్టి పోరాడిన గొప్ప యోధుడు దొడ్డి కొమురయ్య అన్నారు. చాకలి ఐలమ్మ పేరును యూనివర్సిటీకి పెట్టినట్టుగానే, దొడ్డి కొమురయ్య శాశ్వతంగా గుర్తుండిపోయేలా మంత్రివర్గ సహచరులతో మాట్లాడి సరైన నిర్ణయం తీసుకుంటామన్నారు. దొడ్డి కొమురయ్య భవన ప్రాంగణం ఒక విద్యా వేదిక కావాలని, విజ్ఞానం పంచాలని, కురుమ సోదరులకు విద్య కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రుణమాఫీ, వరికి బోనస్, ఉచిత విద్యుత్, రూ.500 లకే సిలిండర్, పేదలకు వైద్య సౌకర్యాలు అందించడం వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎక్కువగా బలహీన వర్గాలకు అందాయని చెప్పారు. తెలంగాణ తల్లి జమిందారుల తల్లి కాదని, బహుజనుల తెలంగాణ తల్లిగా ఉండాదలన్నారు. ఏ తల్లి అయితే మన అమ్మ లాగా ఉంటుందో, అడక్కుండానే మన ఆకలిని గుర్తించి బుక్కెడు అన్నం పెడుతుందో అలాంటి తెలంగాణ తల్లిని తెచ్చుకున్నామని చెప్పారు. మన అమ్మకు.. అక్కకు ప్రతిరూపం తెలంగాణ తల్లి అన్నారు. ఒక పక్క వరి, సజ్జలు, జొన్నలు, మొక్కజొన్న వంటి తెలంగాణలో పండించే పంటతో పాటు నా బిడ్డలు చల్లంగా ఉండాలి.. తన బిడ్డలు శాశ్వతంగా అభివృద్ధి పథం వైపు నడవాలని ఆశీర్వదించే తెలంగాణ తల్లిని మనం ప్రతిష్టించుకున్నామని అన్నారు. కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, కర్నాటక రాష్ట్ర మాజీ మంత్రి హెచ్‌ఎం రేవణ్ణ పాల్గొన్నారు.



### చదువు, ఆరోగ్యంపై సర్కారు ప్రత్యేక దృష్టి

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా

2



### నాణ్యమైన భోజనం అందించాలి

- డీసీపీ రాజమహేంద్ర నాయక్

3



### రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

- 8 మందికి గాయాలు

4

General News




# చదువు, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

- విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని చదవాలి
- ప్రతి సబ్జెక్టుపై పట్టు సాధించాలి
- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** విద్యార్థుల చదువు, ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో డైట్, కాస్మోటిక్స్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని నమిలిగొండ గ్రామ పంచాయతీ పరిధిలో గల టీజీఎంఆర్ఈఐఎస్ పాఠశాల, జూనియర్ కళాశాల (గర్ల్స్)ల్లో నిర్వహించే ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ కలెక్టర్ కు ఘన స్వాగతం పలికారు. అలాగే పాఠశాల, జూనియర్ కళాశాలలోని తరగతి గదులు, పరిసరాలు, వంట గదిని, కూరగాయలను, సరుకులను పరిశీలించి, మంచిగా ఏర్పాటు చేశారని నిర్వాహకులను కలెక్టర్ అభినందించారు. అనంతరం పదవ తరగతి, బైపీసీ మొదటి ఏడాది చదువుతున్న విద్యార్థులతో ముఖాముఖి అయ్యారు. ఎస్ఏ 1 మార్కులను, అందులో వచ్చిన గణితం, తెలుగు, ఇంగ్లీష్ మార్కుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎన్ని గంటలు చదువుతున్నారు? స్టడీ అవర్స్ పట్టికను అనుసరిస్తున్నారా? స్టడీ అవర్స్ లో ఏం సబ్జెక్ట్స్ చదువుతున్నారు? మీ లక్ష్యాలు ఏంటి? అని ఆరా తీశారు. వచ్చే పది ఫలితాల్లో 10/10 జీపీఏ సాధించాలని, అందుకు తగ్గట్లుగా కష్టంతో ఇష్ట పడి చదవాలని, పూర్తి సిలబస్ పట్ల పట్టు తెచ్చుకోవాలని, నిత్యం ప్రతి సబ్జెక్టును సాధన చేయాలని, ఉత్తమ మార్కులు వచ్చేలా కృషి చేయాలని, ఎంచుకున్న లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలన్నారు. అంతకుముందు కొత్త డైట్ మెనూ బోర్డును విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మాధవీ లత, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆడ, మగ తారతమ్యం వద్దు

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని జాఫర్గఢ్ లో గల సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో డైట్, కాస్మోటిక్స్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ రిజ్వాన్ బాషా తో పాటు ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత ఆనాడు విద్యా శాఖ మంత్రిగా ఈ డైట్ చార్జీల పెంపుకు చైర్మన్ గా వ్యవహరించి పెంచడం జరిగిందన్నారు. వసతి గృహాల్లో చదివే విద్యార్థుల పట్ల వారి తల్లితండ్రులు తమ బిడ్డ గురించి ఎలా ఉంది.. ఏం తింటుంది అని ఆందోళన చెందుతారన్నారు. ప్రతి తల్లి తన బిడ్డ క్షేమంగా ఉండాలని కోరుకుంటారన్నారు. ఆనాడు ప్రభుత్వ పాఠశాలల్లో ఇన్ని సౌకర్యాలు లేవని, ప్రస్తుత విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలను కల్పించిందని, ప్రపంచంలో, దేశంలో ఆడపిల్లలు అద్భుతంగా చదువుకొని, ఉన్నత లక్ష్యాలు సాధిస్తున్నారన్నారు. ఆడపిల్లలను తల్లిదండ్రులు తప్పనిసరిగా చదివించాలని, ఆడచ, మగ అనే తారతమ్యం లేకుండా ఇద్దరినీ సమాన దృష్టితో చూడాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో వెంకన్న, ప్రిన్సిపాల్ వరలక్ష్మి, ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు, సిబ్బంది, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# కోకాపేటకు తరలిన సిద్దిపేట జిల్లా నాయకులు

**చేర్యాల, మన చౌరాస్తా :** కోకాపేటలోని దొడ్డి కొమురయ్య ఆత్మ గౌరవ కురుమ భవనం ప్రారంభోత్సవ సభకు చేర్యాల, మద్దూరు, కొమరవెల్లి, దూల్మిట్ట మండలాల నాయకులు తరలి వెళ్లారు. సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కోరే ఎల్లయ్య, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి అందె నాని ఆధ్వర్యంలో చేర్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి కనకయ్య, మద్దూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బియ్య మహేష్, చేర్యాల సోషల్ మీడియా కో కన్వీనర్ గౌండ్ల శ్రీనివాస్ ఈరుమాల్ల రవి కుమార్, ఈరూ మల్లయ్య, శ్రీనివాస్, ఒగ్గు రమేష్, శిగుల్ల కొమురయ్య, బండారి అంజయ్య, మీస సత్యనారాయణ తదితరులు తరలి వెళ్లారు.




# గౌడ జనుల ఐక్యతకు గోపా ముందుండాలి

**జనగామ, మన చౌరాస్తా :** రాజ్యాధికార సాధన లక్ష్యసాధనకు శ్రమిస్తున్న బహుజనుల భాగస్వామి గౌడ సమాజం ఐక్యతకు గోపా ముందుండి నడిపించాలని గోపా నాయకులు కోరారు. శనివారం ఉదయం స్థానిక కెమిస్ట్స్ భవన్ లో జరిగిన గోపా జనగామ జిల్లా అధ్యక్షుడు మేకపోతుల ఆంజనేయులు గౌడ్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న గోపా రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్రేముల యాదగిరి, చెక్కిళ్ళ మధుసూదన్ గౌడ్, వ్యవస్థాపక అధ్యక్షుడు కన్న పరశురాములు గౌడ్ ప్రసంగించారు. జిల్లాలో ఇప్పటికే మండల కమిటీలు ఎన్నిక జరుపుకొని జిల్లా కమిటీని ఎన్నుకోవడం అభినందనీయం అన్నారు. గత రెండు సంవత్సరాల కాలంలో జిల్లా కమిటీ నిర్వహించిన కార్యక్రమాల నివేదికను కార్యదర్శి రాజబోస్ సమర్పించగా సభ్యులు కరతాళ ధ్వనులతో ఆమోదించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మేకపోతుల ఆంజనేయులు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా భైరగోని శ్రీనివాస్ గౌడ్, కోశాధికారిగా దూడల సంపత్ గౌడ్, ఉపాధ్యక్షులుగా గూడ రాజబోసు గౌడ్ ,మాచర్ల ప్రభాకర్ గౌడ్ , బుడిగె కృష్ణమూర్తి గౌడ్, అంబటి అంజయ్య గౌడ్, బబ్బూరి శ్రీకాంత్ గౌడ్, కార్యదర్శులుగా దూరి ఉపేందర్ గౌడ్, కొయ్యడ శ్రీరామ్ గౌడ్, మాచర్ల బాలరాజు గౌడ్, ఓడపల్లి అశోక్ గౌడ్, సహాయ కార్యదర్శులుగా మాచర్ల చంద్రమౌళి గౌడ్, వనమోయిన వెంకన్న గౌడ్, కుర్రేముల మోహన్ గౌడ్, తాళ్లపల్లి బాబు గౌడ్, కుర్ర సురేందర్ గౌడ్, కార్యవర్గ సభ్యులుగా తొలుపునూరి రామచంద్రంగౌడ్, బిక్కి రవీందర్ గౌడ్, తోట మల్లేష్ గౌడ్, వెలిశాల రాం నర్సయ్య గౌడ్, బత్తిని చొక్కయ్య గౌడ్, నర్మేట కృష్ణ గౌడ్, గౌరవ సలహాదారులుగా తీగ సిద్ధిమల్లయ్య గౌడ్, అంబటి రాజయ్య గౌడ్, మాచర్ల రాములు గౌడ్, దూడల రమేష్ గౌడ్, వగలబోయిన విజయ్ కుమార్ గౌడ్, మడిపల్లి ఐలయ్య గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగరాజులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అంబటి రాజయ్య, దూడల రమేష్, బి.చొక్కయ్య, బి.కృష్ణమూర్తి, వి.విజయ కుమార్, జి.రామకృష్ణ అంతకుముందు ప్రసంగించారు.

Local News



# నాణ్యమైన భోజనం అందించాలి


## ▪ డీసీపీ రాజమహేంద్ర నాయక్

**జనగామ, మన చౌరాస్తా :** రెసిడెన్షియల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ అన్నారు. శనివారం జనగామ జిల్లా కేంద్ర కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన నూతన డైట్ మెనూ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం రెసిడెన్షియల్ విద్యార్థుల సంక్షేమ దృష్టిలో పెట్టుకొని వారికి డైట్ చార్జీలను పెంచిందన్నారు. అనంతరం కళాశాలలో వంటశాల , టాయిలెట్స్ , డార్మెటరీ లలో పరిశుభ్రతను ఆయన పరిశీలించారు. ప్రభుత్వ నూతన డైట్ చార్టును ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ పి.అనిల్ బాబు ఆధ్యక్షత వహించగా జనగామ పట్టణ సీఐ దామోదర్ రెడ్డి, ఎస్సై రాజేశ్ , కళాశాల కోఆర్డినేటర్ వీరాస్వామి, అధ్యాపకులు, పి.డి.రాజు, వార్డెన్ సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.



## అమ్మ భాష..
# కమ్మనైన భాష

**కాజీపేట, మన చౌరాస్తా :** మణికొండ శ్రీగాయత్రి టెక్నో స్కూల్లో శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'మాతృభాష పరిరక్షణ', 'పండగలు సంప్రదాయాలు' అనే అంశాలపై నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆయా అంశాలపై అనర్గళంగా ప్రసంగించారు. సీహెచ్ ఈశాన్వి (8వ తరగతి), కె.హాసిని (9వ తరగతి), జి. సహస్ర (9వ తరగతి) వరసగా తొలి మూడు స్థానాల్లో నిలిచారు. ప్రిన్సిపాల్ రచన పటేల్, సీఈవో సర్వేశ్వరరావు విజేతలకు బహుమతులు, ధ్రువపత్రాలు అందజేశారు. మాతృభాష ఎంతో కమ్మనైన భాషని, మన భావాలు స్పష్టంగా వెల్లడించగలమని విద్యార్థులు తమ ఉపన్యాసాల్లో చెప్పారు. అమ్మ భాషను పదిలంగా కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మన పండగలు సమైక్యత, సంప్రదాయాలకు ప్రతీకలని విద్యార్థులు పేర్కొన్నారు.



# మీసేవ నిర్వాహకులు ఐక్యంగా ఉండాలి

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా కేంద్రంలో బతుకమ్మ కుంట వద్ద ఉన్న లయన్స్ క్లబ్ లో తెలంగాణ మీ సేవ ఫెడరేషన్ జనగామ జిల్లా సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా సమావేశ నిర్వహణకు పాటు పడిన ఊరడి సతీష్ ని అభినందిస్తూ జనగామ జిల్లా మీసేవ నిర్వాహకులు అధిక సంఖ్యలో పాల్గొని, తెలంగాణ మీ సేవ ఫెడరేషన్ మెంబెర్స్ కి మీసేవ లో ఉన్న సమస్య లపై చర్చించారు. ఆర్ ఓ ఆర్, పహాణి లు మీసేవ ద్వారా ఇవ్వాలని, భీమా ఐదు లక్షల నుంచి పది లక్షలు పెంచాలని, హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని, నూతన సర్వీస్ లు మొదలవుతాయాని, ప్రతి మీసేవకు యూ సి ఎల్ ఆధార్ వస్తదని, మీసేవ నిర్వాహకులు మరణించిన యెడల వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం రాష్ట్ర, స్థానిక జిల్లా నిర్వకులతో సహాయం పొందేలా ప్రోత్సహం అందిస్తానన్నారు. కార్యక్రమం లో తెలంగాణ మీసేవ ఫెడరేషన్ అధ్యక్షుడు భైర శంకర్, జనరల్ సెక్రటరీ మొయినొద్దీన్, ఉపాధ్యక్షుడు ఎర్రోళ్ల బాలరాజు, లీగల్ అడ్వైసర్ రాయల ఉదయ్ కుమార్, జనగామ జిల్లా అసోసియేషన్ మెంబెర్స్, మీసేవ నిర్వాహకులు పాల్గొన్నారు.






# కస్తూర్బా పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలి

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** బచ్చన్నపేట మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాలలో నెలకొన్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఎస్ఎఫ్ఐ జిల్లా బృందం కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించి విద్యార్థుల బాగోగులు అడిగి తెలుసుకోవడానికి వెళితే లోపలికి రానివ్వకుండా స్థానిక ప్రిన్సిపాల్ అడ్డుకున్నారన్నారు. పాఠశాలలో అనేక సమస్యలతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని సందర్శించడానికి వెళితే వాళ్ళ బండారం బయటపడుతుందనే ఉద్దేశంతో లోపలికి రాకుండా అడ్డుకోవడం సరైంది కాదన్నారు. పాఠశాల ఆవరణలో కుక్కలు, పందులు స్వైర విహారం చేస్తున్నయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ ఘటనలు జరిగి 50 మంది విద్యార్థులు చనిపోయారని, రాష్ట్రంలో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనల గురించి రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. హాస్టల్లో నెలకొన్న సమస్యల్ని ఎస్ఎఫ్ఐ దృష్టికి వస్తే ఉద్యమిస్తారనే భయంతో పాఠశాల సమస్యలను గోప్యంగా ఉంచుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పాఠశాల హాస్టల్లో మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని, విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడితే ఎస్ఎఫ్ఐ చూస్తూ ఊరుకోదని రానున్న రోజులలో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి దండుగుల మురళీకృష్ణ, కేవీపీఎస్ మండల కార్యదర్శి మనోహర్, నాయకులు కీర్తన, నజరీన్, స్నేహ ఆర్య శ్రీనాథ్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు



**చేర్యాల, మనచౌరాస్తా :** చేర్యాల మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకునికి తీవ్ర గాయాలై కాలు విరిగిన ఘటన పట్టణంలోని వీరభద్ర కళా మందిర్ సమీపంలో జరిగింది. మండలంలోని ముస్త్యాల గ్రామానికి చెందిన గూడేపు రవికుమార్ తన ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి వెళుతుండగా ఆటోను డీ కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు చేర్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించగా డాక్టర్ల సలహా మేరకు మెరుగైన వైద్యం కోసం హైదరాబాదుకు తీసుకెళ్లారు.

# పారిశుద్ధ కార్మికులకు స్వెటర్ల పంపిణీ

**వరంగల్, మన చౌరాస్తా :** గ్రేటర్ వరంగల్ పరిధి 27 డివిజన్లోని పారిశుద్ధ కార్మికులకి కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ చలి తీవ్రతను తట్టుకోవడానికి పారిశుద్ధ కార్మికులకు స్వెటర్స్, రైన్ కోట్స్, దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది, ప్రభుత్వాలు పారిశుద్ధ కార్మికుల శ్రేయస్సును కోరుకుంటే కార్మికులు ప్రజా శ్రేయస్సు కోరుకుంటారని అన్నారు. కోమల, సుజాత ,విజయ్, బాబు వర్కర్లు పాల్గొన్నారు.

General News

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

## ఎనిమిది మందికి గాయాలు

## దేవరుప్పుల మండలంలో ఘటన



**దేవరుప్పుల, మన చౌరాస్తా :** జనగామ, సూర్యపేట హైవేపై జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు చనిపోగా 8 మందికి గాయాలయ్యాయి. జిల్లాలోని దేవరుప్పుల మండలంలో జరిగిన ఈ ఘటన వివరాలు స్థానికుల కథనం ప్రకారం.. జనగామ నుండి తిరుమలగిరి వైపు వస్తున్న అశోక్ లేలాండ్ ట్రాలీ వాహనం, తిరుమలగిరి నుండి జనగామ వైపు వస్తున్న టవేరా వాహనాలు మరిపడిగ బస్టాండ్ వద్ద ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో దేవరుప్పుల మండలం కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన మరిపెల్లి యకన్న, సూర్యాపేట జిల్లా తిరుమలగిరి గ్రామానికి చెందిన సంపత్ లు అక్కడిక్కడే మృతి చెందాడు. మరోకరు కొన ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నాడు. మిగిలిన క్షతగాత్రులను హుటాహుటిన జనగామ జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

### ఆ టైమ్ లో బస్సులు లేకనే..

దేవరుప్పుల ఎంఈవో కార్యాలయంలో గత కొన్నేళ్లుగా మెసెంజర్ గా విధులు నిర్వహిస్తున్న ఎం. యాకన్న పలువురికి తలలోనాలుకల ఉండేవాడు. జనగామకు శుక్రవారం సాయంత్రం పని మీద వెళ్లాడు. ఆయన ఇంటికి (కామారెడ్డిగూడెం) వచ్చేందుకు రాత్రి 10 దాటిన తర్వాత బస్సులు లేకపోవడం.. అప్పటికే లేట్ అవుతుండటంతో జనగామచౌరస్తాలో ట్రాలీ వెహికల్ లో ఎక్కాడు. జనగామ సూర్యపేట ప్రధాన రహదారి పై మరిపడిగ స్టేజీ వద్ద వేగంగా ఉన్న రెండు వాహనాలు ఢీకొనడం.. సడెన్ బ్రేక్ లు వేయడంతో ట్రాలీలో నిలబడిన ఇద్దరు ట్రాలీ ముందు భాగంలో ఢీకొని అంతే స్పీడ్ తో వెనక్కి వెళ్లడంతో ట్రాలీకి ఉండే ఇనుప పట్టీకి తాకి అందులోనే పడిపోయారు. ఇనుప పట్టి బలంగా తాకడంతో తలకు తీవ్రగాయమై రక్త స్రావం అయింది. స్థానికులు శబ్దాలకు బయటకు వచ్చి చూసి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు సహాయక చర్యలు చేపట్టి క్షతగాత్రులను జనగామ ఏరియా హాస్పిటలకు అంబులెన్స్ లో తరలించారు. అప్పటికే తీవ్రంగా గాయపడిన రక్త స్రావం కావడంతో ట్రాలీలో ప్రయాణిస్తున్న ఇద్దరు చనిపోయినట్లు జనగామ ఏరియా హాస్పిటల్ వైద్యులు చెప్పారు. కాగా అందులో ఉన్న మరొకరు చావు బతుకుల మధ్య ఉన్నట్లు సమాచారం. యాకన్న మృతిపట్ల ఎంఈవో, ఎమ్మార్సీ సిబ్బంది రవీందర్, యాకస్వామి, నరసింహులు, సీఆర్పీలు, ఉపాధ్యాయ సంఘాల నేతలు సానుభూతి ప్రకటించారు.

### బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు

యాక్సిడెంట్ లో చనిపోయిన యాకయ్య కొడుకు మర్రిపెల్లి బెనహర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. జనగాం వెళ్లి తిరిగి దేవరుప్పుల కు టాటా ఏస్ వాహనం లో ఎక్కి వస్తుండగా మరిపడిగ స్టేజ్ వద్ద రాగానే ఎదురుగా వస్తున్న టవేర వాహనం అతి వేగంగా, అజాగ్రత్త గా వాహనం నడిపి టాటా ఏస్ వాహనం కు డాష్ ఇవ్వడంతో తండ్రితో పాటు తిరుమలగిరి కి చెందిన సంపత్ ఇద్దరు చనిపోయారని తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.





## హాస్టళ్లలో అధికారుల భోజనాలు



## సమగ్ర శిక్ష ఉద్యోగులకు

# బీఎస్టీఏ సపోర్ట్

**హనుమకొండ, మన చౌరాస్తా :** సమ్మె చేస్తున్న ఎస్ఎస్ఏ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే బేషరతుగా స్పందించి పరిష్కరించాలని కోరుతున్నాం గత దశాబ్ద కాలంగా విద్యాశాఖ లో అనేక రకాల పనులు అత్యవసర పనులతో పాటు చేసి చాలీచాలని వేతనాలతో దుర్భర జీవితాలను గడుపుతున్నారు. వారి కుటుంబాలకు మెడికల్ ఇన్సూరెన్స్ లేకపోవడం వల్ల అనారోగ్యాలకు గురవుతున్న సందర్భంలో వారు వారి శ్రమకు తగ్గ ఫలితం రానందువల్ల మానసిక ఆందోళనలో ఉన్నారు ప్రభుత్వం పరిపాలనలో ఆదర్శ యజమానిగా వ్యవహరించవలసి ఉంటుంది సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలి అప్పటివరకు తక్షణమే ఉద్యోగ భద్రతతో కూడిన పే స్కేల్ ఇవ్వాలి సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ రీ ఎంగేజ్ విధానాన్ని తీసివేయాలి అలా వారి శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వకుండా సమానం పనికి సమాన వేతనం అందించకుండా రాజ్యాంగం అందించిన సమానత్వాన్ని అందించక వివక్షత చూపడం గర్హనీయంగా బీసీటీఏ భావిస్తున్నది ఈరోజు కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నామని వారికి తక్కువ వేతనాలు లభిస్తున్నందువల్ల మార్కెట్లో వస్తువులు ఏమి తక్కువ ధరకు వారికి లభిస్తాయ? పనిచేసిన చోట నాణ్యమైన వేతనం లభించకపోతే ఎట్లా వారి జీవితాలలో నాణ్యత ఉంటుందా?కావున వెంటనే వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని మినిమం టైమ్ స్కేల్ ఇవ్వాలని బీసీటీఏ హనుమకొండ గౌరవ అధ్యక్షులు తౌటం భాస్కర్, జిల్లా అధ్యక్షులు తుమ్మ తిరుపతి, ప్రధాన కార్యదర్శి కందగట్ల సురేశ్ కోరారు. ఈ కార్యక్రమంలో బాబు, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# నిహారికను అభినందించిన ఎమ్మెల్సీ



**జనగామ, మన చౌరాస్తా :** జాతీయ నెట్ బాల్ టోర్నమెంట్ లో ఆడేందుకు తెలంగాణ రాష్ట్ర టీంకు (అండర్ 14) ఎంపికైన మాల మహాసభ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి కుమార్ కుమార్తె నిహారికను ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ అభినందించారు. ఆటలతో పాటు, చదువులో కూడా రాణించి తల్లిదండ్రులకు, పుట్టిన ఊరుకు మంచి పేరు తేవాలని ఎమ్మెల్సీ ఆకాంక్షించారు. నిహారిక సోదరుడు తాటి యశ్వంత్ కరాటే లో జాతీయ స్థాయిలో బంగారు పతకాలు సాధించాడని, అన్న లాగే తావు కూడా జాతీయ స్థాయిలో బాగా ఆడి రాష్ట్రానికి మంచి పేరు తేవాలని ఎమ్మెల్సీ అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అమిర్ అలీ ఖాన్ తాటి నిహారికను శాలువాతో సత్కరించి మిఠాయిలు తినిపించారు.



# ‘స్పిరిట్’లో మరాఠి ముద్దుగుమ్మ

మన చౌరాస్తా, సినిమా : ఇటీవలే కల్కి 2898 ఏడీ ప్రాజెక్టుతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్. ఇప్పుడు తన కొత్త సినిమాల షూటింగ్స్‌లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. రాజాసాబ్, ఫౌజీ చిత్రాలు కొన్ని నెలలుగా షూటింగ్ జరుపుకుంటున్నాయి. అర్జున్ రెడ్డి, యామిమల్ వంటి హిట్ చిత్రాలతో ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా. ఈ రెండు సినిమాలకు సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ తో ఓ ప్రాజెక్ట్ చేయనున్నారు. భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా లెవల్లో రూపొందించనున్న ఈ చిత్రానికి స్పిరిట్ అనే టైటిల్ ఫిక్స్ చేసినట్లు ఇదివరకు చిత్రయూనిట్ ప్రకటించింది. ఇందులో ప్రభాస్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నాడు. ఇప్పటి వరకు సందీప్ రెడ్డి తెరకెక్కించిన చిత్రాలకు ఈ సినిమా విభిన్నంగా ఉంటుందని ముందు నుంచి టాక్ నడుస్తుంది. త్వరలోనే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ కానుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే స్పిరిట్ మూవీ గురించి నిత్యం ఏదోక న్యూస్ ఫిల్మ్ వర్గాల్లో చక్కర్లు కొడుతుంది. తాజాగా ఈ చిత్రం గురించి ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ వినిపిస్తుంది. స్పిరిట్ చిత్రంలో మరాఠి, బాలీవుడ్ ఇండస్ట్రీలో స్టార్ డమ్ అందుకున్న ఓ హీరోయిన్ నటించనుందట. ఈ అమ్మడుకు తెలుగులోనూ మంచి ఫాలోయింగ్ ఉంది. 2025లో షూటింగ్ ప్రారంభం కానున్న ఈ సినిమాకు నటీనటుల ఎంపిక జరుగుతుంది. నివేదికల ప్రకారం ఈ సినిమాలో కథానాయికగా మృణాల్ ఠాకూర్ ను ఎంపిక చేశారని ప్రచారం జరుగుతుంది. ఈ సినిమాలో కరీనా కపూర్, సైఫ్ అలీ ఖాన్ కీలకపాత్రలలో కనిపించనున్నారట. వీరిద్దరిది నెగిటివ్ రోల్స్ ఉంటాయని టాక్ వినిపిస్తుంది. ఇక ఇప్పుడు ఈ సినిమాకు హీరోయిన్ గా మృణాల్ ను ఎంపిక చేశారనే టాక్ నడుస్తుంది. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు ఎలాంటి క్లారిటీ రాలేదు. ఈ చిత్రానికి సందీప్ మునుపటి బ్లాక్ బస్టర్ యానిమల్ సంగీతాన్ని అందించిన హర్షవర్ధన్ రామేశ్వర్ ఈమూవీకి మ్యూజిక్ అందించనున్నారు. భద్రకాళి పిక్చర్స్, టి-సిరీస్ సంయుక్తంగా ‘స్పిరిట్’ని నిర్మిస్తున్నాయి. ‘స్పిరిట్’ 2026లో విడుదలయ్యే అవకాశం ఉంది. ఈ సినిమా పూర్తయిన వెంటనే సందీప్ రెడ్డి వంగా రణ్‌బీర్ కపూర్‌తో ‘యానిమల్ పార్క్’ షూటింగ్ ప్రారంభించనున్నారు.

# Varsha

## Digitals

మీ పుట్టిన రోజు, పెళ్లిరోజుల శుభాకాంక్షలు..
నూతన సంవత్సర గ్రీటింగ్ కార్డ్స్ మరియు క్యాలెండర్లను ఆకర్శనీయంగా డిజైనింగ్ చేయబడును..
వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.

**8555 800 812**

**9676 400 812**

